ఆది హిందూ ఉద్యమం

- ఆది హిందూ ఉద్యమం హైదరాబాద్‌లో జరిగింది.
- వెనుకబడ్డ వర్గాల వారిని అప్పట్లో అంటరానివారిని, పంచములని, దళితులని అనేక ఇతర నామాలతో పిలిచేవారు.
- వెనుకబడ్డ వర్గాల వారిని ఆది హిందువులని మాదరభాగ్యరెడ్డివర్మ పేర్కొన్నారు.
- ఆది హిందూ ఉద్యమాన్ని చేపట్టిన వాడు భాగ్యరెడ్డి వర్మ.
- ఆది హిందువులు స్థానికంగా ఏదైనా తప్పుగాని, అన్యాయాన్ని గాని జరిగితే స్థానిక పంచాయితీల ద్వారా పరిష్కరించుకొనేవారు.
- దీనిలో భాగ్యరెడ్డి వర్మ తన నేతృత్వంలో న్యాయ పంచాయితీలను ఏర్పాటు చేశారు.

ఆదిహిందూ మహా సభలు:

- 1921 నుంచి 1924 వరకు వరుసగా జరిగాయి.
  1921 – పాపన్న
  1922 – వామన నాయక్
  1923 – కేశవరావుకోరట్కర్
  1924 – రాజాధనరాజ్ గీరజ్
- 1925 ఏప్రిల్ 1న రాజా ప్రతాప్ గిర్జీ అధ్యక్షతన హిందూ ధర్మ పరిషత్ పేరున ఒక మతపరమైన కాన్ఫరెన్స్ హైదరాబాద్‌లో జరిగింది.
- ఈ కాన్ఫరెన్స్ భాగ్యరెడ్డి వర్మ ప్రసంగం ఆది హిందువుల సమస్యలపై అందరిని కదల్చివేసింది.
- 1924లో అరిగే రామస్వామి ఆది హిందూ జాతీయసభను స్థాపించాడు.
- 1925లో కోడి రామ్మూర్తి అధ్యక్షతన ఆది హిందూ యువ జిమ్నాస్టిక్స్ పోటీలు ప్రేమ్ థియేటర్ మైదానంలో నిర్వహించబడ్డాయి.
- 1931 లక్నో ఆది హిందూ సమావేశ అంబేద్కర్ దళితుల ఏకైక ప్రతినిధిగా ప్రకటించబడ్డాడు.
- అంబేద్కర్ 1944లో ఆంధ్రా దేశంలో పర్యటించి ఆది హిందూ ఉద్యమాన్ని వ్యాప్తి చేశాడు.
- అంబేద్కర్ అనుచరులు జయభేరి అనే పత్రికను స్థాపించాడు.
- బి.ఎన్.వెంకట్రావు హైదరాబాద్ అంబేద్కర్‌గా పిలవబడ్డాడు.
- ఇతను 1922లో ఆది ద్రావిడ సంఘంను స్థాపించాడు.
- ఇతను 1927లో సి.ఎస్ – యతిరాజ్, కె. రామస్వామి, అరిగ్ రామస్వామితో కలిసి ఆది హిందూ మహాసభను స్థాపించాడు. (దేవదాసి వ్యవస్థ నిర్మూలన, దళితుల ఐక్యత కోసం దీనిని స్థాపించాడు.)
- హైదరాబాద్‌లో హైదరాబాద్ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం స్థాపించబడింది.

భాగ్యరెడ్డి వర్మ స్థాపనలు:

- హిందూ సోషల్ సర్వీస్‌లీగ్ – 1911లో స్థాపించాడు. దీనిలో అధికంగా సవర్ణులను/అగ్రవర్ణాల వారిని చేర్చాడు. ఇది ఆది హిందూ సంక్షేమం కోసం స్థాపించబడింది.
- హిందూ స్మశాన వాటిక – అంబర్‌పేటలో స్థాపించాడు. ఈ స్థాపనకు సహకరించింది – వామనాయక్, పాండురంగా జోషి, మాడపాటి.
- ఆది హిందూ వాలంటీర్‌కోర్ – సభలు/సమావేశాలు ఏర్పాట్లు చూసేందుకు సేవా కార్యక్రమాల కోసం ఏర్పాటు చేశాడు. దీనిలో మొత్తం 35 మంది వాలంటీర్‌లు ఉండేవారు.
- జగన్మిత మండలి – ప్రాచీన వసుదైవ కుటుంబకం అనే వైదిక భావనను ప్రచారం చేయడానికి హరి కథలు చెప్పించేవాడు. నాటకాల ద్వారా ప్రజలలో జాగృతిని తీసుకొనివచ్చాడు.
- మాన్యసంఘం – ఆదిహిందూసామాజిక సేవాసమాఖ్య.
- పత్రిక – హైదరాబాద్ తెలుగు వారపత్రిక
- దక్కన్ హూమానిటేరియన్ లీగ్‌కు కార్యదర్శి
- కాశీనాథుని నాగేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు భాగ్యరెడ్డి వర్మ కార్యక్రమాలకు ధనసహాయం చేసేవారు.
- 1925లో ఆదిహిందూ కళాకారుల చిత్ర, శిల్ప ప్రదదర్శనాన్ని రెసిడెన్సీ బజార్‌లో ప్రారంభించాడు.
- 1927లో అలహాబాద్ ఆదిహిందూ సదస్సులో దక్షిణ భారత దేశానికి ప్రాతినిధ్యం వహించారు (బాంబే నుంచి డా॥బి.ఆర్. అంబేద్కర్ ఈ సదస్సుకు హాజరయ్యారు).
- 1931 లక్నో ఆదిహిందూ సమావేశానికి ఇతను అధ్యక్షుడయ్యాడు (దీనిలో అంబేద్కర్ దళితుల ఏకైక ప్రతినిధిగా ప్రకటించబడ్డాడు)
- 1933 నాగ్‌పూర్ ఆదిహిందూ సదస్సులో పాల్గొన్నాడు. ఇది ఇతని చివరి సమావేశం.
- 1939 ఫిబ్రవరి 18న మహాశివరాత్రినాడు మరణించాడు.